'మీరింతవరకు 'ప్రజాబంధు ప్రైవేట్ కంపెనీ లిమిటెడ్' యొక్క ప్రొప్రైటరుగారి చేతిలో కదలాడే కలంగారు మాట్లాడగా విన్నారు. ఇప్పుడు 'ప్రజాసేవా ప్రైవేట్ లిమిటెడ్ యొక్క మేనేజింగ్ డైరెక్టరుగారి చేతిలో ప్రతి నిత్యం, ప్రతి ముఖ్య విషయానికి కదిలే, మెదిలే కలంగారు ప్రసంగిస్తారు' అని తమ ఆసనాన్ని అలంకరించారు ఆనాటి సమావేశాన్ని నిర్వహిస్తున్న అధ్యక్ష కలంగారు.

అది జాతీయ, అంతర్జాతీయ, రాజకీయ, పారిశ్రామిక, సాంస్కృతిక, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో నిర్వహించబడే సంస్థలలో ఉన్నత పదవులను ఆక్రమించిన ప్రధాన అధికారుల చేతుల్లో కదలాడే కలాల సంఘ సమావేశం. ఆనాటి సభలో పాల్గొన్న 'ప్రతినిధి' కలం ప్రముఖులు వారి వారి అనుభవాలను, సూచనలను, సలహాలను, కోర్కెలను కలిసి కలబోసుకుంటున్న సమయం అది.

అధ్యక్ష కలంగారి ఆదేశానుసారం ప్రజాసేవా ప్రైవేట్ లిమిటెడ్ యొక్క మేనేజింగ్ డైరెక్టరు

# కలం చెప్పిన కథ



## డి.వి. రమణమూర్తి

గారి కలంగారు తమ ఉపన్యాసానికి ఉపక్రమించారు.

ఈ సదస్సులో గల నాతోటి కలం సోదరులకు నా నమస్సులు. నాతర్వాత మీతో ముచ్చటించబోయే సోదరులు యింకా చాలామంది వున్నారన్న విషయం గుర్తుంచుకొని సాధ్యమైనంత క్లుప్తంగా యిటీవల మా కంపెనీలో నాకు కలిగిన ఒక చిన్న అనుభవాన్ని మీ ముందుంచుతాను.

ఆనాటికి నా నివాసం ఒక కలాల షాపు. నా నేస్తాలతోపాటు నేనుకూడా ఆ షాపులో పెట్టబడి అద్దాల షో కేసులో అందంగా బంధింపబడి వున్నాను.

ఆవేళ సోమవారం అనుకుంటాను. సమయం పన్నెండుగంటలు దాటివుంటుంది. మా షాపు ముందొక జీపు వచ్చి ఆగిన శబ్దం విన్నాం. కాని జీపులూ, కార్లూ ఆగగానే వచ్చే బూట్ల చప్పుడుకు బదులుగా నీరసమైన పాత చెప్పుల చప్పుడు వినిపించింది. తీరా చూస్తే, ముసలాయనలా కనిపించే ఓ వ్యక్తి నీరసంగా అడుగులు వేసుకుంటూ షాపులో అడుగుపెట్టాడు. అతని నీరసానికి కారణం తనకి తిండిలేక, కడుపునిండక, పెళ్ళాం బిడ్డలకింత తిండి పెట్టలేక పడే బాధ అంటే యీ సమాజం అంగీకరించదనీ, తన అసమర్థత, అనారోగ్యం, దురదృష్టం అనుకుని తృప్తి చెందుతూ వుండివుంటాడు. ఆ అస్థిపంజరంలాంటి మనిషి విలువగల కలాలను చూపించమన్నాడు. షాపు యజమాని ఆ వ్యక్తి వైఖరిని చూసి విలువగల కలాలను చూపించమన్నందుకు ఆశ్చర్యపోయేవాడే అతను కాలినడకన వచ్చివుంటే... జీపులో వచ్చాడు కాబట్టి, ఏదో ప్రముఖ సంస్థకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడనే అంచనా వేసాడు.

'విదేశీయా, స్వదేశీయా' అడిగాడు షాపు యజమాని.

'పెద్దవాళ్ళలో చాలామందికి విదేశీ సరుకు మీదున్న మోజు స్వదేశీ సరుకుమీద ఉండదులెండి. విదేశీదే చూపండి' అన్నాడు వచ్చినాయన.

అప్పుడు నన్ను చూపెడుతూ 'వెల పాతిక' అన్నాడు షాపు యజమాని. నన్ను పైకీ, క్రిందికీ నిదానంగా చూసి ఈ కలం చాలా ఆర్టిస్టిక్‌గా ఉందంటూ, 'ఓసారి సిరాలో ముంచి వ్రాసి దీన్నివ్వండి' అన్నాడు. నిజం చెప్పొద్దూ, నాకు ఆశ్చర్యం కలిగింది. కళావిహీనమైన ఆ కళ్ళలో కళాదృష్టి ఉన్నందుకు. బహుశా కాసు లేనివాడికే కళాత్మకమైన హృదయం ఉంటుందేమో అనిపించింది. నిజంకూడాను. యెందుకంటారా? నేను నిజంగా అందంగా ఉంటాను. పోతే అంతక్రితం నన్ను చూచిన కలవాళ్ళ కళ్ళకు నా అందం కనిపించలేదు. బహుశా వాళ్ళకు కళాదృష్టి కంటె కాంతా కాంచనాల మీదే దృష్టి పెరుగుతుందేమో.

మా షాపు యజమాని నన్ను ఒక చక్కని ప్లాస్టిక్ పెట్టెలో పెట్టి, ఆయనకు అందిస్తూ 'బిల్లు ఎంతకు వ్రాయమంటారు' అని అడిగాడు. 'ఎంతకేమిటి' అన్నాడు గుమాస్తా ఆశ్చర్యంగా.

ఆ గుమాస్తా వేసిన ప్రశ్నకు నాకు నవ్వొచ్చింది బ్రతకడం చేతకాని వెర్రివాగమ్మ లాగున్నాడని. షాపు వాడు వేసిన ప్రశ్న వెనుక ఉన్న మర్మాన్ని గుర్తించలేని అతని నిర్మలమైన మనస్సుకి నాకు సంతోషం

కలిగింది. పైనించి క్రిందివరకూ నీతినీ, నిజాయితీని విలువునా భూస్థాపితం చేస్తున్న ఈ రోజుల్లో ఇలాంటి మనిషి ఉన్నాడా అనిపించింది. ఇంతవరకూ నాలాటి కలాలను కొన్నవాళ్లలో చాలామంది బిల్లు యెక్కువ ధరకే వ్రాయించుకొని వెళ్లారు.

'ఇంతకూ బిల్లు యెంతకు వ్రాయమంటారు' అడిగాడు షాపువాడు.

కొన్న ధరకే వ్రాయండి. ప్రజా సేవా ప్రైవేట్ లిమిటెడ్ పేరున వ్రాయండి. అతన్ని ఆశ్చర్యంగా చూస్తూ బిల్లు వ్రాసిచ్చాడు షాపు యజమాని. బిల్లునూ, నన్నూ జేబులో పెట్టుకొని బయలుదేరాడు గుమాస్తాగారు.

*　　*　　*

జీపులో అడుగు పెడుతూ పదవోయ్ సాయిలూ అన్నాడు డ్రైవర్‌తో గుమాస్తా.

'కంపెనీకేనా శ్రీపతిగారూ, ఇంకా యేమైనా కొనాలా ?' అన్నాడు సాయిలు.

'కంపెనీకే, అర్జంటుగా పోనీ, ఎమ్. డి. (మేనేజింగు డైరెక్టరు) గారు ఎదురు చూస్తుంటారు.'

'దేనికోసమండీ ?'

'దేనికేమిటీ ? యీ కలం కోసం.'

'ఈ కలం కోసమా అండీ ఈ ఆరు కిలో మీటర్లు దూరం మనం వచ్చింది.'

'అవును.'

'నాకు తెలీకడుగుతాను పతిగారూ ! ఎమ్. డి. గారి దగ్గర వేరే కలాలు లేవా అండీ ?'

'ఉన్నాయి, కానీ వారు నిత్యం వాడే కలం సరిగ్గా వ్రాయటంలేదంట, అందుచేత వారి అమూల్యమైన భావపరంపరకు అంతరాయం కలుగుతుందంట, అందుకని మనం క్రొత్త కలం తేవటానికి బయలుదేరాం.'

'అవున్లెండి. ఆఫీసులో గుమాస్తాకు కాగితా ఉండవు, కలం ఉండదు, సిరా ఉండదు. కాని వీళ్లకు కలాలకు పాలీలు పాడైతే క్రొత్త కలాలు కావాలి, పాతవి బాగుచేయిస్తే చాలదూ ?'

'పెద్దవాళ్లు అలాంటి తప్పు పనులు చేయరోయ్, మనలాగా రిపేరు సరుకూ, సెకండ్‌హాండ్ సరుకులు తాకరు. అందుచేత క్రొత్తరకం కావాలని పి. ఎస్. (పర్సనల్ సెక్రటరీ) గారికి ఆర్డరు వేయగా, వారు ఓ. యమ్. (ఆఫీసు మేనేజరు) గారికి ఉత్తర్వు జారీ చేయగా, వారు నాకీ పని పురమాయించారు.

ఈ కలం ఎమ్. డి. గారికి అర్జంటుగా కావాలి గనుక యీవేళ జీపిచ్చారు. లేకపోతే రానూ పోనూ ఈ పన్నెండు కిలోమీటర్లు దూరం నా ఆరోగ్యం, శక్తి యెలావున్నా చచ్చినట్టు నడిచో సైకిలుమీదో వెళ్లాల్సిందే. కలానికి కావలసిన డబ్బు, నాలుగు లీటర్ల పెట్రోలుకు కావలసిన డబ్బూ, యిచ్చి అర్జంటుగా కలాన్ని తెమ్మన్నారు. అదీ యీవేళ మనం కంపెనీ జీతం నువ్వు ఎనిమిదీ, నేను పన్నెండూ పుచ్చుకుంటున్నందుకు చేస్తున్న పని యిదన్నమాట.

అలా గుమాస్తా పతి, డ్రైవర్ సాయిలు సంభాషణలను వింటూ జీపు ప్రయాణంచేసి, ఓ పెద్ద భవంతి ముందాగాను. అదే ప్రజాసేవా ప్రైవేట్ లిమిటెడ్. ఉరకలువేస్తూ పతిగారు

త్వరలో ప్రారంభం

సీరియల్ — **మగదిక్కు** — పైడిపాటి సుబ్బరామశాస్త్రి

పెద్ద కథ — **ఓ తార కథ** — మురాల ఇందిరారఘు

నన్ను లిఫ్టులో ఆరవ అంతస్తుకి తీసుకెళ్లి వారి ఓ. ఎం. గారి చేతిలో పెట్టారు.

నన్ను బాగా నిదానంగా చూసి 'క్రొత్త మోడల్‌లా వుందే' అన్నారు ఓ. ఎమ్. 'అవునండీ' అన్నాడు పతి.

'వెరీగుడ్' అని ఓ ఖర్చులేని కాంప్లిమెంటు పారేసి పైవారి అభిమానాన్ని అర్జంటుగా చూరగొనడానికి పి. ఎస్. గారి దగ్గరకు నన్ను తీసుకెళ్లారు. పి. ఎస్. గారు ఆరోజు తన జీతం ఇరవైయెనిమిది రూపాయలూ ఒక కలాన్ని తమ ఎం. డి. గారికి అందివ్వడానికి అన్నట్టు, ఓ. ఎమ్. గదిలో అడుగు పెట్టగానే 'ఏమిటండీ యీ ఆలస్యం ? ఎమ్. డి. గారు రెండుసార్లు అడిగారు.' అన్నాడు చిరాగ్గా పి ఎస్. గారు.

'చిత్తం చిత్తం...యిదుగోనండీ' అంటూ అందించారు ఓ. యమ్. గారు. 'ఓయస్ చాలా బాగుంది. మంచి సెలక్షనే...కాని యిలా అన్నానని పతిగాడితో చెప్పకు. అసలే గుమాస్తాగాడు, ఈ మాట వింటే కళ్లు నెత్తికొస్తాయి. ఇహ మీరెళ్లొచ్చు.' అన్నారు పి. ఎస్. గారు.

పి. యస్. గారు నన్ను తీసుకుని వారి యం. డి. గారి గదిలో అడుగు పెట్టేసరికి చల్లగా, చక్కగా హాయిగా పరిమళంతో వుందా గది. ఒకే వొక్క మనిషి కూర్చునే ఆ గదిని కొన్ని వేలు పెట్టి అందంగా అలంకరించారు. కాని అదే ఆఫీసులో శ్రమించి పని చేసే గుమాస్తాలకు కనీసపు అవసరాలు అంటే గాలి, వెలుతురు, నీరు, కూర్చునే సదుపాయాలు వుండాలని ఆలోచించినట్లు లేదు. సుఖాలు, సదుపాయాలు పెద్ద ఉద్యోగస్తులకేనా, చిన్నవాళ్లకు అక్కర్లేదా అనిపించింది నాకు.

ఆ కంపెనీ యం. డి. గారు ఆరోజు పనిచేసి తీసుకోబోయే ఎనభైరూపాయలకూ న్యాయం చేకూరుస్తున్నారు. ఎలా అంటారేమో, టేబిల్ మీద ఒకప్రక్క సీసా, దానిక్కావలసిన అనుబంధ సామాగ్రి, మరో ప్రక్కన తదనంతరం కావలసిన ఖరీదయిన భోజన పదార్థాలు. తిన్నగా వెళ్లి నన్ను వారి యెదుట పెట్టి, 'దీనిక్కూడా అమ్మగారి అంగీకారం కావాలా సార్ !' అన్నారు పి. యస్. గారు అతి వినయంగా.

యం. డి. గారు బరువుగా వ్రాలిపోతున్న కనురెప్పలను బలవంతంగా పైకెత్తి మాట్లాడటానికిష్టంలేని పెదిమలను నిర్బంధంగా మాట్లాడించటానికి ప్రయత్నిస్తున్నట్లు మాట్లాడారు.

'మీ కెన్నిసార్లు చెప్పాలండీ ! ప్రతి చిన్న విషయానికీ నన్ను, నన్ను డిస్టర్బ్ చేస్తారు. ఈ కంపెనీలో అవసరమైన ప్రతి చిన్న విషయానికీ అమ్మగారి అంగీకారం వుంటే నా అంగీకారం ఉన్నట్లే, పెద్దవాళ్ల విషయాలు తెలియవూ ? తెలుసుకోడానికి ప్రయత్నించరూ. యిన్నాళ్లు సర్వీ చేసారు, యింకెప్పుడండీ ఇలాంటి విషయాలు నేర్చుకుంటారు.' అంటూ గ్లాసుని తీసి తన పనిలో నిమగ్నులైపోయారు.

'సారీ సార్' అని నన్ను బయటకు తీసుకొచ్చి ఓ. యం. గారిని పిలిచి, 'మీ కెన్నిసార్లు చెప్పాలండీ మన కంపెనీకి ఏ వస్తువు తెచ్చినా ముందు అయ్యగారి బంగళాకు పంపి అమ్మగారి అంగీకారం తీసుకు ఆఫీసుకు తేవాలని; ఆ పని అర్జంటుగా చేయండి ముందు' అని నన్ను ఆయనకు అందించారు.

ఆయన అనగా ఓ. యం. గారు బయటకొచ్చి పతిగారిని పిలిచి 'మీరు చేసే వెధవ పనులన్నిటికి చివాట్లు తింటున్నానయ్యా. ఈ కలాన్ని యిక్కడకు తెచ్చేముందు అయ్యగారి బంగళాకు వెళ్లి అమ్మగారి అంగీకారం తీసుకొని రాలేదు, ఎందుకు తీసుకుంటారూ, యిక్కడ నేనున్నానుగా 'పాపాల భైరవుణ్ణి' అన్నీ మింగడానికి.'

'కలమేగదా అనుకొని వెళ్లలేదండి.'

'కలం కాదుగదా. చీపురు కట్టయినా అమ్మగారి అంగీకారం ఉండాలయ్యా. యింక మాట్లాడక వెళ్లండి. వెళ్లి అమ్మగారికి చూపించి రండి... అంటూ నన్ను ఆయనకు అందించారు

'ఈ యెండలో నడిచివెళ్లాలా ?' అన్నాడు పతి.

'అవునయ్యా, యెండలో కాకపోతే ఎయిర్ కండిషన్డ్ కారులో వెళ్తారేమిటి ? ఇదిగో పతిగారూ మీరు అతిసాధారణమైన గుమాస్తా. గుమాస్తా అంటే ఏమిటి ? ఎండలో ఎండి వానలో తడిసి, ఆకలికి మాడి, అప్పులతోను, జబ్బులతోనూ బాధపడేవాడన్నమాట. ఎండ పొడ తగలకుండా నీడపట్టున ఎ. సి. గదిలో కూర్చోడానికి మళ్లీ జన్మలో అధికారివై పుడుదురుగానిలే. ఈసారికి జీపు వేసుకొని వెళ్లిరండి' అని చెప్పి లోపలికి వెళ్లిపోయారు ఓ. యం. గారు.

పతి నన్ను తీసుకుని బయలుదేరాడు. పాపం అతను యెవరిమీద విరుచుకుపడతాడు. పడితే, గిడితే డ్రైవర్‌మీద విరుచుకుపడాలి. అలా చేస్తే వాడు చాచి చెంప వాయించి నీ తాత్తో చెప్పుకో అంటాడు. వాళ్లెంతకయినా తెగిస్తారు. కార్మికలోకంలో కావలసినంత ఐకమత్యం ఉంది. యెటొచ్చీ 'వి'నాయకులే దాన్ని విఘ్నం చేస్తుంటారు. ఈ తెల్ల కాలరు గుమస్తాలున్నారే, వీళ్లే తెగించమాలేరు, ఊరుకోమాలేరు, వీళ్ల ఉద్రేకాలన్నీ సోడాగ్యాస్‌లా అట్టే కాలం నిలవవు. ఐకమత్యంగా ఉండలేని క్రియాశూన్యులు అని అనుకుంటూ పతి జీపు దగ్గరికెళ్లి 'పద సాయిలూ' అన్నాడు.

'మళ్లీ ఏటికావాలి బాబూ ?'

'మార్కెట్టుకు కాదులే, అయ్యగారి బంగళాకు.

'రిలో యెక్కడయినా బండి ఆవు. ఒక పెగ్ ముకొని వెళ్దాం.'

'గుమాస్తాబాబులు మీరేటి తాగుతారులెండి. ఇ యిళ్లల్లో ఒక్కడు సంపాదిస్తే పదిమంది గాకుని తింటారండి. కడుపునిండా గంజే ఉండదు. దండి, నానిప్పిస్తే ఓ సీసాడు నాటుసారా...'

'నే నన్నది అదికాదోయ్ బాబు, టీ గురించి.'

'అదా సంగతి' అంటూనే నీరుసపడిపోయాడు యిలు. దారిలో ఒక తాటాకుల విలాస్‌లో టీ తాగుతూ అంతవరకూ ఆవేళ నా గురించి ఐన ర్పు సాయిలుతో ముచ్చటించాడు ముసలి మాస్తా పతి.

'ఆఫీస్ నుండి సిటీకి, సిటీ నుండి ఆఫీసుకు, ఫీసు నుండి బంగళాకు, బంగళానుండి ఆఫీసుకు కపుమీద మనం తిరిగిన దూరం యెంత ఉంటుం సంటావ్ సాయిలూ?'

'ఉంటాదండి, సుమారు ఓ పదిహేను కిలో మాటర్ల దూరం ఉంటాదండి.'

'ఐతే ఎంత పెట్రోలు ఖర్చు అయివుంటుం సంటావు?'

'మంచి బండి ఐతే... ఓ రెండు లీటర్లుసాలు సండి, ఈ డొక్కు జీపు మంచినీళ్లలా తాగేస్తుందండి, ఓ మూడు లీటర్ల పెట్రోలు అయివుంటాదండి.

'అంటే సుమారు పన్నెండు రూపాయలు. అంతేకాదు, ఈవేళంతా మనం ఈ కలం తేవడం అనే డ్యూటీ మీద ఉన్నాం గాబట్టి, ఈ రోజు జీతం యెనిమిది రూపాయలు నాజీతం ఈ రోజుకి పన్నెండురూపాయలు కలుపు. అంటే కలం ఖరీదు ఇరవై ఐదు. పెట్రోలు ఖరీదు పన్నెండు రూపాయలు, మన రోజుకూలి ఎనిమిది, పన్నెండు కలసి మొత్తం ఎభై ఏడు రూపాయలన్నమాట.

టీ త్రాగటం పూర్తయినాక బయలుదేరి అయ్యగారి బంగళాకు చేరుకున్నారు. అక్కడ ఆఫీస్ ప్యూన్ పేరుతో బంగళాలో పనిచేస్తున్న వాచ్‌మెన్‌ను వాకబుచేస్తే అమ్మగారికి బంగళాలో ఏమీ తోచక ఉదయపుఆట సినిమాకు వెళ్లినట్లు చెప్పమని వాచ్ మెన్‌కి చెప్పి వెళ్లారంట. అక్కడికే వెళ్లారో మరెక్కడికి వెళ్లారో తెలియదన్నాడు వాచ్‌మెన్.

అమ్మగారి ఆగమనం కోసం నిరీక్షిస్తూ, గేటు దగ్గరే ఉన్న వటతరు శీతల ఛాయలో విశ్రమించారు పతి, సాయిలు. వారితోపాటు నేనుకూడా. రెండు దాటింది. మూడు దాటింది. అమ్మగారింకా రాలేదు.

అక్కడ ఓ.యం.గారూ, పి.యస్. గారూ తనకోసం కథకళినృత్యం చేస్తుంటారు... అను కున్నాడు పతి. అనుకున్నట్లే ఓ. యం. గారు బంగళాకు ఫోన్‌చేయగా చెట్టుక్రింద మా అవస్థను వాచ్‌మెన్ విన్నవించాడు.

అంతలో అమ్మగారు కారులో వచ్చారు. ఆమె బాగా అలసిపోయినదానిలా కనిపించారు. అట్టి పరి స్థితిలో వారికి యిబ్బంది కలిగించడం సబబుకాదని తెలిసినా, ప్రభుకార్యం తప్పదని భావించి పతి నన్ను లోపలికి తీసుకువెళ్లాడు.

'ఏం యిలా వచ్చారు' అన్నారు అమ్మగారు.

ఇంచుమించు రెండుగంటల క్రితం ఆఫీసులో అయ్యగారిని ఏఅవస్థలో చూసానో యిక్కడ అమ్మ గారు కూడా అదే అవస్థలో ఉన్నట్లు అనిపించింది నాకు.

'అయ్యగారికి ఈ కలం కొన్నామండి' తమకు చూపించమన్నారండి, తమకి నచ్చితే వారికి నచ్చి నట్లేనండి' అన్నాడు పతి. ఆమె కాస్సేపు నన్ను చూసి, 'లవ్లీ, చాలా బాగుందయ్యా! రేపు నాకొకటి యిలాంటిదే పంపమన్నానని మీ పి. యస్. గారితో చెప్పు' అంటూ పతికి నన్ను అందించి బద్ధకంగావళ్ళు విరుచుకుంటూ,తేలిపోతున్న అడుగులతో తూలిపోతూ లోపలికి వెళ్లిపోయారు. పతి నాతో బయటికి వచ్చి 'పద సాయిలూ' అటూ జీపెక్కాడు.

'అమ్మగారికి నచ్చిందా అండీ?'

'నచ్చింది, అంతేకాదు, యిలాంటిదే యింకొ కటి వారికి తెమ్మన్నారు'

'డబ్బిచ్చారా?'

'డబ్బా, వెర్రినాయనా, బంగళాకు, బంగళా వాసులకు కావలసిన చిల్లరసామాగ్రికీ అయ్యే ఖర్చంతా కంపెనీ ఖాతాలోనే జమకడతారు' అన్నాడు.

సాయిలు 'యిదిచాలా అన్యాయం కదండీ.'

'నిజమే. కాని నువ్విలాంటి అన్యాయం, అధర్మం అక్రమం అనే ధర్మసమ్మతమైన మాటలన్నావని మన కంపెనీ పెద్దలకు తెలిసిందంటే నిన్ను కటకటాల మెక్కి పంపి నీ వుద్యోగం ఊడపీకేయడం న్యాయ సమ్మతం అంటారు.

'అదీ నిజమేనండి, కష్టపడ్డోడికి కూడెక్క డుందినెండి.'

నిజం చెప్పొద్దూ! వాళ్ల అనుకుంటున్న మాటలన్నీ నగ్నసత్యాలే అనిపించింది నాకు. యింతలో కంపెనీ దగ్గరకు చేరుకున్నాం.

నగరిలో, ఆమూలసౌధంబులో, ఆరంతస్తుల మేడలో, ఎయిర్‌కండిషన్డ్ గదిలో యం.డి.గారి కోసం తేబడిన నన్ను, అమ్మగారి అంగీకారం తర్వాత, పతి గారు ఓ.యం. గారికివ్వగా వారు నన్ను, పి. యస్. గారికి అందివ్వగా, వారు నన్ను ఎ. సి. గదిలోనికి తీసుకుని వెళ్లి, 'సార్, అమ్మగారు ఓ.కే. చేసారండి, వారికి యిలాంటి కలం వొకటి రేపు పంపమన్నారండి' అన్నారు పి. యస్. గారు. 'దట్స్‌గుడ్, పంపించండి ఇహ మీరు వెళ్లొచ్చు.' అని చెప్పి నన్ను పట్టుకొని వ్రాయడం ప్రారంభించారు.

ఆ క్షణానికి ఏభై ఏడు రూపాయల విలువగల నేను ఆయన చేతిలో కదులుతూ అతి ముఖ్యమైన నాలుగు వాక్యాలూ వ్రాసాను. ఆ నాలుగు వాక్యాలూ మనవిచేసి నా ఉపన్యాసాన్ని విరమిస్తాను.

'ఈనాడు మనదేశం తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని యెదుర్కొంటుంది. ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఈ కారణంగా కంపెనీ ఖర్చులు పెరిగిపోతున్నాయి. అందుచేత కంపెనీలో జరిగే అనవసరపు ఖర్చులు తగ్గించాలి. ముఖ్యంగా కొంత సిబ్బందిని తగ్గించడం. ఆఫీసులో కలం, కాగితాలు, యితర ఖర్చులు తగ్గించాలి, వీలయినంత పొదుపు అవలంబించి, కంపెనీ నష్టపోకుండా చూడవలెనని నిర్ణయం చేసుకోవాలి. ఈ విషయాలు దృష్టిలో ఉంచుకొని, పి. యస్. గారు అవసరమైన చర్యలు తీసుకుని ఉత్తర్వులు జారీచేయవలెను...' అని వ్రాసాను. తర్వాత యం.డి. గారు పి.యస్. ను పిలిచి పై వాక్యాలను వ్రాసిన కాగితాన్ని అందిస్తూ 'అమ్మ గారికి కలం రేపు తప్పకుండా పంపించండి' అన్నారు.

'ఇదీ నా అనుభవం' యికసెలవు.'.

అని 'ప్రజాసేవా ప్రైవేట్ లిమిటెడ్ యం. డి. గారి కలంగారు తమ అనుభవాన్ని విన్నవించారు.




అన్ని మిల్లుల వస్త్రములను ఒకేచోట మిల్లు ధరలకే అందించ గల అధునాతన షోరూమ్!

కామధేను మిల్లువస్త్రముల ప్రత్యేక షోరూమ్

టెక్స్‌టైల్ కాంప్లెక్స్ బీసెంట్‌రోడ్. విజయవాడ-2.

PHONE: 62420